# NINTH CLASS MODEL PAPER (TS)

## SUMMATIVE ASSESSMENT - 1

## TELUGU PAPER - I

**Time: 2 : 45 Hrs.** **PART - A and B** **Max.Marks: 40**

సూచనలు:

1) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివి, మిగతా 2.30 గంటల సమయంలో జవాబులు రాయాలి.

2) పార్ట్ - A లో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలో రాయాలి.

3) పార్ట్ - B లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాసి పార్ట్ - A జవాబు పత్రానికి జతచేయాలి.

సమయం: 2 గంటలు **పార్ట్ – A** మార్కులు: 30

**I.** వ్యక్తీకరణ – సృజనాత్మకత (స్వీయ రచన)

అ) కింది ప్రశ్నలకు అయిదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **$4 \times 3 = 12$**

**1.** బూర్గుల వారి న్యాయవాద పటిమ ఎలాంటిది?

**2.** 'ధర్మార్జునులు' పాఠ్యభాగ కవి గురించి రాయండి.

**3.** దాశరథి రంగాచార్యుల నవలల గురించి మీ అభిప్రాయాన్ని తెలపండి.

**4.** కరవు రాకుండా ఉండాలంటే ఎలాంటి పరిస్థితులు ఉండాలి?

ఆ) కిందివాటిలో ప్రతి భాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో సమాధానం రాయండి. **$3 \times 6 = 18$**

**5.** శతక మధురిమ పాఠం తెలిపే జీవిత సత్యాల గురించి రాయండి.

**(లేదా)**

'ధర్మార్జునులు' పాఠం ద్వారా మీరు గ్రహించిన విషయాలను సొంత మాటల్లో రాయండి.

**6.** రంగాచార్యుల రచనల్లోని నేపథ్యాల గురించి రాయండి.

**(లేదా)**

బూర్గుల వారి వ్యక్తిత్వాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

**7.** కుమురం భీం బాల్యం గురించి వివరించండి.

**(లేదా)**

సురవరం ప్రతాపరెడ్డి గారి గోల్కొండ కవుల సంచిక గురించి తెలపండి.

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 10

1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) విద్యార్థులు జవాబులను ప్రశ్నపత్రంలో నిర్దేశించిన స్థలంలో రాయాలి.

భాషాంశాలు 10 మార్కులు

అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి. **$2 \times 1 = 2$**

**1.** ఉపకారం **2.** కృషి

★ కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎన్నుకొని దాన్ని సూచించే అక్షరాన్ని (A, B, C, D) బ్రాకెట్‌లో రాయండి.

**ఆ) కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు సరైన అర్థాన్ని గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**3.** నవీన్ నజాకతు వస్త్రాలు ధరించాడు. ( )

A) గట్టిదైన B) సున్నితమైన C) బరువైన D) ఏదీకాదు

**4.** జలధి ఒడ్డున ఇసుక మేటలు ఉన్నాయి. ( )

A) చెరువు B) నది C) సముద్రం D) కాలువ

**5.** తెలంగాణలో నీటికి కొదవ లేదు. ( )

A) స్థానం B) కొరత C) అవకాశం D) ప్రాణం

**6.** ఇలలో అందరూ బాగుండాలి. ( )

A) భూమి B) ఆకాశం C) లోకం D) సముద్రం

**ఇ) కింది ప్రశ్నలకు పర్యాయ పదాలు గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**7.** మంచి సఖుడు కలిగి ఉండటం అదృష్టం. గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి. ( )

A) శ్రీహరి, పుత్రుడు B) స్నేహితుడు, మిత్రుడు C) దోస్తు, కుస్తీ D) తోడు, నీడ

**8.** తండ్రి పదానికి సమానార్థక పదాలు గుర్తించండి. ( )

A) నాయన, అయ్య B) అమ్మ, అవ్వ C) తల్లి, అమ్మ D) అబ్బ, అవ్వ

**9.** ఆగ్రహం, క్రోధం అనే పర్యాయ పదాలకు సమానార్థక పదాన్ని తెలపండి. ( )

A) బాధ B) కోపం C) జపం D) నిగ్రహం

**10.** ధర, ధాత్రి, ధరణి పదాలకు సరిపోయే పర్యాయ పదం? ( )

A) క్షితి B) గతి C) గగనం D) తరుణి

**ఈ) కింది పదాలకు నానార్థాలు రాయండి.** $2 \times \frac{1}{2} = 1$

**11.** తెలంగాణ ఉద్యమం గొప్పగా సాగింది. గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

A) విషయం, ఆట B) ఉద్యోగం, పని C) యత్నం, పోరాటం D) ఆరాటం, ఆశ

**12.** అయిదు, గృహ పార్శ్వ ప్రదేశం అనే పదాలకు సరైన నానార్థ పదం? ( )

A) వంచన B) పంచ C) కుంచె D) నందన

**ఉ) కింది వాక్యాల్లో ప్రకృతులకు వికృతులు, వికృతులకు ప్రకృతులు గుర్తించండి.** $4 \times \frac{1}{2} = 2$

**13.** మన భాషను కాపాడుకోవాలి. గీత గీసిన పదానికి వికృతి పదం? ( )

A) బాస B) భాషె C) బాసె D) బస

**14.** పెద్దల పట్ల గారవం కలిగి ఉండాలి. గీత గీసిన పదానికి ప్రకృతి పదం? ( )

A) గొరవం B) గరావం C) గౌరవం D) గరొవం

**15.** శక్తి పదానికి వికృతి పదం? ( )

A) సత్తి B) శకితి C) సెత్తి D) సకితి

**16.** దేశంలో నాయం వ్యవస్థ గొప్పది. గీత గీసిన పదానికి ప్రకృతి పదం ( )

A) న్యయం B) న్యాయం C) నైయం D) నాయము

**ఊ) కిందివాటికి వ్యుత్పత్త్యర్థాలను గుర్తించండి.** $2 \times \frac{1}{2} = 1$

**17.** 'యమధర్మరాజు వరం వల్ల జన్మించినవాడు' అనే వ్యుత్పత్తికి పదం? ( )

A) తనూజుడు B) అచ్యుతుడు C) ధర్మ తనూజుడు D) భాస్కరుడు

**18.** నృపాలుడు పదానికి వ్యుత్పత్తిని గుర్తించండి. ( )

A) నరులను పాలించనివాడు B) నరులను దూరంగా ఉంచేవాడు

C) నరులను పాలించేవాడు D) రాజులను పాలించేవాడు

**సమాధానాలు**

**పార్ట్ - B**

**1.** ఇతరులకు ఉపకారం చేయడంలో ముందుండాలి.

**2.** లక్ష్యసాధన కోసం కృషి చేయాలి.

3-B, 4-C, 5-B, 6-C, 7-B, 8-A, 9-B, 10-A, 11-C, 12-B, 13-A, 14-C, 15-A, 16-B, 17-C, 18-C.

రచయిత: జి.అంజాగౌడ్

www.pratibha.eenadu.net
www.pratibha.eenadu.net